5న 'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్ నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటలవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా 'హోలిస్టిక్ ట్రయాంగిల్ ఆఫ్ హీలింగ్ బ్యాక్ పెయిన్' అనే అంశంపై ఒడిశా యూత్ ఐకాన్-2018, బెస్ట్ ఫిజియోథెరపిస్ట్-2017 గుర్తింపు పొందిన ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమ్‌రంజన్ ఓజా ఉపన్యాసం ఇస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040-23001234లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

సత్తా చాటిన జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని


రాజశ్రీకి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న అతిథులు

రాయదుర్గం: రాష్ట్ర స్థాయి పోటీలలో రాయదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాజశ్రీ సత్తా చాటారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో రాయదుర్గం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని సత్తా చాటింది. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీలో అహింస, ప్రకృతి పట్ల ప్రేమతో సహా జాతిపిత మహాత్మాగాంధీ యొక్క విలువలు, బోధనలను వ్యక్తీకరించడంతో రాజశ్రీకి ఎల్‌బీ స్టేడియంలో రూ.5వేల నగదు బహుమతి ,సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు.

'స్పీడ్ బ్రేకర్లు వేయించండి'

మణికొండ: నార్సింగి నుంచి మణికొండకు వచ్చే ప్రధానరోడ్డుపై పుప్పాలగూడ సంతోష్‌నగర్ కాలనీ వద్ద స్పీడ్ బ్రేకర్‌లు లేక రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులుకు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సురేందర్ మాట్లాడుతూ నార్సింగి ట్రాఫిక్ పోలీసులు సూచించిన చోటనే స్పీడ్ బ్రేకర్‌లను వేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ చెప్పారని ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు మున్సిపాలిటీకి లేఖ రాయాలని కోరామన్నారు. ప్రధాన కార్యదర్శి సురేందర్, కోశాధికారి రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ


కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సింధు రెడ్డి తదితరులు

రామచంద్రాపురం (పటాన్‌చెరు): పటాన్‌చెరు నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ కార్మికులకు, కూలీలకు శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వి.ఆదర్శ్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, ఆకాశం అనాధాశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు మాజీ శాసన మండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దసరా పండగ సందర్భంగా నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింధూరెడ్డి, మాజీ సర్పంచి రాజేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్‌గౌడ్, అంజయ్య, కృష్ణకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కమల్ లైఫ్ స్టైల్‌లో బాలీవుడ్ నటి మౌని రాయ్



మాదాపూర్: మాదాపూర్ హైటెక్‌సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన కమల్ లైఫ్ స్టైల్ హౌస్‌ను బాలీవుడ్ నటి మౌని రాయ్ ప్రారంభించారు. తనకు లగ్జరీ వాచెస్ అంటే చాలా ఇష్టమన్నారు. బంగారం, వెండి ఆభరణాలు, డెకరేటివ్ క్రిస్టల్స్, అంతర్జాతీయ హై ఎండ్ ఫెర్ఫ్యూంల క్యూరేటెడ్ సెలక్షన్‌ను ప్రదర్శిస్తుందన్నారు.

ఊరేగింపు ..నిమజ్జనం

శేరిలింగంపల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తారానగర్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. తారానగర్‌లో దుర్గాభవానీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ వెలుగుల మధ్య శుక్రవారం తారానగర్‌లో భారీ ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా దారిపొడవునా మహిళలు అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చారు. డప్పుచప్పుళ్ల నడుమ నృత్యాలు చేశారు. ఉత్సవ సమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని గంగారం చెరువులో నిమజ్జనం చేశారు.

కొత్తందాల కుంట..

చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్

కొత్తకుంట చెరువు

చందానగర్ : హఫీజ్‌పేట్ డివిజన్ కొత్తకుంట చెరువు ఆహ్లాదాన్ని పంచుతోంది. గతంలో చుట్టుపక్కల కాలనీల నుంచి మురుగునీరు నేరుగా కొత్తకుంట చెరువులోకి చేరేవి. స్థానికుల వినతి మేరకు ఎమ్మెల్యే స్వచ్ఛంద సంస్థలతో మాట్లాడి చెరువు సుందరీకరణకు చర్యలు తీసుకున్నారు. మురుగు నీటి కోసం ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి చెరువులో చేరకుండా మళ్లించారు. యుద్ధప్రతిపాదికన సుందరీకరణ పూర్తి చేశారు. చెరువు చుట్టు పూల మొక్కలు నాటారు. ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్, వినాయకనగర్ కాలనీలవాసులు నిత్యం చెరువు వద్దకు వస్తున్నారు. రోజు ఉదయం, సాయంత్రం సమయాలలో వృద్ధులు వాకింగ్, యువకులు ఓపెన్ జిమ్, చిన్నారులు ఆడుకుంటున్నారు. మహిళలు వాకింగ్ చేయడానికి వస్తున్నారు. దీంతో ఈ ప్రాంతమంతా సందడిగా మారింది.


చిన్నారుల ఆట వస్తువులు, బెంచీలు



రోజూ వాకింగ్ చేస్తున్నాను


కొత్తకుంట చెరువును అభివృద్ధి చేయడంతో ప్రకాష్‌నగర్, వినాయక్‌నగర్ కాలనీలవాసులు రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, వాకింగ్ చేస్తున్నారు. సెలవు రోజుల్లో అయితే కుటుంబాలతో పాటు వచ్చి సేదదీరుతున్నారు.
– వెంకట్‌రెడ్డి, కాలనీవాసి

పచ్చదనంతో నిండింది


చెరువు చుట్టూ పచ్చదనం, ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. సాయంత్రం ఆటవిడుపుగా వస్తున్నారు. వివిధ రకాల పూలమొక్కలు, పచ్చదనం పరుచుకునేలా జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి.
–ప్రశాంత్, స్థానికుడు

ముగిసిన 'స్వచ్ఛతా హీ సేవా'

రాయదుర్గం: 'స్వచ్ఛతా హీ సేవా' ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎఫ్‌డీడీఐ) ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన రోడ్డు, ఇతర ప్రాంతాలలో ఫ్యాకల్టీ , అధికారులు చెత్తాచెదారం, వ్యర్థాల తొలగించారు. వీరిందరినీ ఎఫ్‌డీడీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ తేజ్‌లోహిత్‌రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా చేయడం కాదని, ప్రతి ఒక్కరూ తాము నివసించే ఇల్లు, చదువుకునే తరగతిగది, ఇన్‌స్టిట్యూట్ పరిసరాలు, పనిచేసే కార్యాలయాలను పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే ఉర్దూ విశ్వవిద్యాలయంలో స్వచ్ఛతా హీ సేవ ముగింపు, గాంధీ జయంతిని పురస్కరించుకొని పలు రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న 'గాంధీ' చిత్ర ప్రదర్శన

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మనూలో యూనివర్సిటీ ఫిల్మ్ క్లబ్ పర్యవేక్షణలో సర్ రిచర్డ్ అటెన్‌బరో దర్శకత్వం వహించిన ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'గాంధీ' చిత్రాన్ని ప్రదర్శించారు. యూనివర్సిటీ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మెరాజ్ అహ్మద్ ముబారక్ మాట్లాడుతూ సత్యం, అహింస, సరళత విలువలను చిత్రీకరించడంలో ఈ చిత్రం ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ మెరాజ్ అహ్మద్, డాక్టర్ జిబ్రార్ అహ్మద్, ఎంఏఖుద్దూస్, పలువురు ఫ్యాకల్టీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎఫ్‌డీడీఐ హైదరాబాద్‌లో..

రావణ దహనం


హఫీజ్‌పేట్‌లో రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

రాయదుర్గం: దసరాను పురస్కరించుకొని ఇందిరా నగర్ ఇంటర్నేషనల్ హనుమాన్‌ధామ్ ఆశ్రమంలోని ఆలయంలో రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు, చైర్మన్ లాల్మన్‌మక్కన్‌సింగ్, అర్చకుడు మహేందర్‌పాండే పర్యవేక్షణలో భారీ రావణాసురుడి విగ్రహాన్ని తయారు చేసి అందులో టపాసులు పెట్టి పూజ నంతరం టపాసులు కాల్చారు.

హఫీజ్‌పేట్‌లో ..

చందానగర్: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని రావణ దహనం కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. అంతకుముందు భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు.


ఇందిరానగర్ ఐహెచ్‌డీపీ ఆలయంలో..

ఫుట్‌పాత్‌ల కబ్జా..
రోడ్డెక్కుతున్న పాదచారులు

- ఫ్లెక్సీలతో నిండిపోతున్న ఫైనం
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు.. జీహెచ్‌ఎంసీ అధికారులు
- ఖైరతాబాద్, జూబ్లీహిల్స్‌లలో 78 కిలోమీటర్ల మేర ఆక్రమణలు

బంజారాహిల్స్: పాదచారులు నడవాల్సిన నడకదారులు ఒకవైపు ఆక్రమణలు, చిరు వ్యాపారాలతో, మరోవైపు ఫ్లెక్సీలతో ఆక్రమణలకు గురవుతున్నాయి. దర్జాగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా, ఆక్రమిస్తున్నా అటు జీహెచ్‌ఎంసీ గానీ, ఇటు ట్రాఫిక్ పోలీసులు గానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

- ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, కేబీఆర్ పార్కు, చింతల్‌బస్తీ, పంజగుట్ట, అమీర్‌పేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, శ్రీనగర్‌కాలనీ, ఇందిరానగర్, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ తదితర ప్రాంతాల్లో ఫుట్‌పాతలన్నీ ఏనాడో ఆక్రమణలకు గురయ్యాయి.
- ఇందిరానగర్, కృష్ణానగర్, శ్రీనగర్‌కాలనీ ప్రాంతాల్లో ఫుట్‌పాత్ అనేది కనిపించకుండాపోతోంది.
- బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు ప్రధాన గేటు ముందు నిత్యం వేలాది మంది వాకర్లు, సందర్శకులు, నడిచే ఫుట్‌పాత్‌పై అక్రమంగా, అడ్డగోలుగా ఏర్పాటవుతున్న ఫ్లెక్సీలతో నడవలేని దుస్థితిలో రోడ్డును ఆశ్రయించాల్సిన పరిస్థితులు తలెత్తాయి. జీహెచ్‌ఎంసీ చెక్‌పోస్టులో సైతం ఫుట్‌పాత్‌ల పైకి వెళ్లకుండా భారీ ఫ్లెక్సీలను కర్రలు, తాళ్లు, వైర్లతో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి ఏర్పాటు చేశారు.
- ఫిలింనగర్‌లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. పెద్దమ్మ గుడికి వచ్చే భక్తులు ఫుట్‌పాత్‌పై నడుద్దామంటే అందుబాటులో లేకుండాపోయాయి. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్-10లో, 36లోనూ ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు న్యూసెన్స్‌గా మారాయి.



- పంజగుట్ట ప్రధాన రహదారిలో అమీర్‌పేట దాకా ఫుట్‌పాత్ అనే పదం ఏనాడో కనుమరుగైపోయింది. ఎన్టీఆర్ మార్గ్‌లోనూ సందర్శకులు నడవలేని స్థితిలో ఫుట్‌పాతలన్నీ కబ్జాలకు గురయ్యాయి. లక్డీకాపూల్‌తో పాటు మాసబ్‌ట్యాంక్, కేర్ ఆస్పత్రి రోడ్డులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఫుట్‌పాత్‌లను పాదచారులకు అందుబాటులోకి తీసుకురావాలని హైకోర్టు జీహెచ్‌ఎంసీని ఆదేశించింది. అయినా ఈ ఆదేశాలు ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు.
- అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలను తొలగించడానికి జీహెచ్‌ఎంసీతో పాటు ట్రాఫిక్ పోలీసులు వెనుకడుగు వేస్తున్నారు. ఇటీవల బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజగుట్ట, ఎస్సార్‌నగర్, సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝళిపించి కొంత హడావుడి చేసినా తిరిగి ఏర్పాటయ్యాయి. నిఘా లేకపోవడం, పర్యవేక్షణ లోపం కారణంగా పంజగుట్ట చౌరస్తాలోని మెరీడియన్ హోటల్‌కు రెండు వైపులా ఫుట్‌పాత్ ఆక్రమణలు నిత్యకృత్యమయ్యాయి.

కనువిందు.. కూచిపూడి



మాదాపూర్: దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సిద్ధేంద్ర కూచిపూడి డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ గురువు సుధా స్రవంతి, సాయిగౌరి శిష్య బృందాలు కూచిపూడి నృత్యప్రదర్శనలతో అలరించారు. శ్రీ విఘ్నరాజం భజే, రామరామ, మహా గణపతిం, కృష్ణం కలయసఖి సుందరం, నటేశకౌతం, శ్రీ చక్రరాజ, అంబే అంబికే, ఓంకారం సృష్టిసారం, దశావతారాలు, నమోనమో దుర్గే, శివాష్టకం, మహిషాసుర మర్ధిని తదితర అంశాలను కళాకారులు లిఖిత, లలిత, లికితేష్, నిత్య, ధన్విత, కీర్తన, విజ్ఞత తదితరులు ప్రదర్శించారు. శిల్పారామంలో ఈనెల 5వ తేదీ వరకు కొనసాగనున్న మేళాలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల చేనేత, హస్తకళా, గృహాలంకరణ ఉత్పత్తులను నగరవాసులు కొనుగోలు చేస్తున్నారు.

చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపికి ధైర్య అవార్డు అందజేత

మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న నాదబ్రహ్మోత్సవ్ -2025 ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రిటైర్డ్ ఐపీఎస్ జె.డి లక్ష్మినారాయణ, చదరంగం అర్జున అవార్డు గ్రహీత కోనేరు హంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఇష్టమైన పనిని కష్టపడి చేస్తే నష్టపడేది లేదని తెలిపారు. ప్రకృతి భగవంతుని కానుక అని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. సాంప్రదాయ వస్త్రాధారణ, పిల్లలపేర్లు,, సినిమాలు మనలో స్ఫూర్తిని నింపేలా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కోనేరు హంపికి ధైర్య అవార్డును అందజేశారు.


కోనేరు హంపికి ధైర్య అవార్డును అందజేస్తున్న వెంకయ్యనాయుడు

ఘనంగా విజయదశమి

కిటకిటలాడిన ఆలయాలు
భక్తిశ్రద్ధలతో శమీపూజ

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో శమీ పూజ చేశారు. అనంతరం జమ్మి ఆకులను పంచుకొని పండగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. -గచ్చిబౌలి/రాయదుర్గం


మధురానగర్‌లోని ఎదురుగడ్డ మైసమ్మ ఆలయంలో శమీ పూజ


లక్షపుష్పార్చనలో పాల్గొన్న భక్తులు


రాయదుర్గంలో..


హుడా ట్రేడ్ సెంటర్ శ్రీ రామాంజనేయ ఆలయంలో జమ్మి పూజలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు


రాజరాజేశ్వరీ దేవి


సామూహిక కుంకుమార్చన


ఊరపోచమ్మ ఆలయంలో..


పోచమ్మ ఆలయంలో..


శివసాయిక్షేత్రంలో..


కాశీవిశ్వేశ్వర స్వామి


శ్యామ్‌లేట్‌వీధిలోని ఊరపోచమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న బస్తీవాసులు


సాయిదత్తగణపతి ఆలయంలో శమీ పూజ..